ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

గంభీరావుపేట, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధనపై ఆరా తీశారు. కళాశాలలో ఇద్దరు అధ్యాపకుల పనితీరుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, విద్యార్థినులు ఆందోళన చెందవద్దని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ ఆనముల అనేందర్ S/o. నర్సయ్య, వల్లంపట్ల గ్రామం ఇల్లంతకుంట మండలం , రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి

వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి RCC ఇల్లు , H.No. 6-6/1 (6-6/2 New) మరియు దీని యొక్క ఖాళీ స్థలం కలిపి మొత్తం విస్తీర్ణం : 302.50 చ॥గ॥ వల్లంపట్ల గ్రామం ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా లో కల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిపో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది : 21-09-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ లక్కాం రమేష్ తేజరావ్ S/o. నర్సయ్యరావ్, BC కాలనీ, చట్టిమల్ల గ్రామం కోనరావుపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి (i) గృహ ఇల్లు, H.No. 3-51/3 మరియు దీని యొక్క ఖాళీ స్థలం కలిపి మొత్తం విస్తీర్ణం : 875 చ॥గ॥ (ii) ఖాళీస్థలం అయిన H.No. 3-51/3 లో భాగం, దీని యొక్క విస్తీర్ణం: 650 చ॥గ॥లు చట్టిమల్ల గ్రామం కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా లో కల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిపో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది : 21-09-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

CHANGE OF NAME

★I, **Raikanapata Devika** W/o. Raikanapeta Anjaiah H.No.9-5-124/1, Bhagavantharao Nagar, Vemulawada Rajanna Sircilla . My Husband Surname was Changed as Raikanapata Devika W/o. Raikanapata Anjaiah.
NTK-333472

CHANGE OF NAME

★I, **Raikanapata Anjaiah** S/o. Ruikamananapeta Hanmanth, Mother Name: Ruikamananapeta Laxmi, Wife Name Ruikamananapeta Devi (Old Names) H.No.9-5-124/1, Vemulawada Rajanna Sircilla . My Father, Mother, Wife Names Changed as Raikanapata Hanmanthu, Raikanapata Laxmi, Raikanapata Devika (New Names)
NTK-333474

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా బాపూజీ వర్ధంతి
- నివాళులర్పించిన నేతలు, ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపూజీ సేవలను కొనియాడారు.

సిరిసిల్ల రూరల్ : తంగళ్లపల్లిలో బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నేతలు

సిరిసిల్ల టౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 21: తెలంగాణ తొలి తరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, పట్టణాధ్యక్షుడు గోలి వెంకటరమణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, వివిధ పార్టీ నాయకులు, మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, పద్మశాలీ, వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు రాపెల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేశ్, ఉపాధ్యక్షుడు గోసికె దేవదాసు, శ్రీరాం సుదర్శన్, కోషాధికారి వనం బాలరాజు, సంయుక్త కార్యదర్శి రాపెల్లి అంబదాస్, యూత్ అధ్యక్షుడు సుంకి భాస్కర్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 21: తంగళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయ సమావేశ మందిరం ఎదుట ఉన్న లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, మచ్చ శ్రీనివాస్, సామల రమేశ్, కోడం రమేశ్, బండి జగన్, మ్యాన శంకర్, పద్మశాలీ సంఘ నేతలు, సభ్యులున్నారు.

వేములవాడ, సెప్టెంబర్ 21: వేములవాడ పట్టణంలోని అర్బన్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ కొండా లక్ష్మన్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సారంపెల్లి కళావతి, లిక్కిడి మంజుల, విద్యార్థులున్నారు.

చందుర్తి సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు చిలుక పెంటయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, బత్తుల వసంతరావు, వేముల శంకర్, నగేశ్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దేవరాజం, నడిగడ్డ సత్యం, నల్ల లక్ష్మణ్, అడ్డగట్ల శంకర్, తదితరులున్నారు.

రుద్రంగి, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ పద్మశాలీ సంఘం నాయకులు బాసని ఓం ప్రకాశ్, మ్యాకల రమేశ్, బాసని దయానందం, ప్రదీప్, తదితరులున్నారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘంలో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షులు గూడూరి భరత్, ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు తడుక బాలకిషన్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ అర్చకులు ఆమంచి సత్యనారాయణ, సంఘ ప్రతినిధులు గౌడ కృష్ణహరి, గౌడ సహదేవు, మల్లేశం, భూమేశ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా సేవలు

మహాజన సభలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, సెప్టెంబర్ 21: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా వారికి మెరుగైన సేవలందిస్తూ లాభాల బాటలో ముందుకు సాగుతున్నామని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసుకున్న మహాజన సభ కార్యక్రమానికి కొండూరి హాజరై మాట్లాడారు. సంఘం ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు అమ్మడమే కాకుండా ఆయా వ్యాపార, వాణిజ్య రుణాలను అందిస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లో సంఘం ద్వారా రైతులకు రూ.13 కోట్ల స్వల్పకాలిక, రూ.90 లక్షల దీర్ఘకాలిక పంట రుణాలు అందించామన్నారు. సభ్యులకు రూ.25 కోట్ల రుణాలను అందించి సంఘాన్ని ప్రస్తుతం లాభాల బాటలో నడిపించుకుంటున్నామన్నారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, వైస్ చైర్మన్ ఎర్ర రామానుజగౌడ్, సీఈవో రాజిరెడ్డి, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, మురళి, అంజిరెడ్డి, రమణ, నర్సయ్య, రాజేశ్వర్‌రావు, భీమ్లా, రాజవీర్, దేవరెడ్డి, రైతులున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగహన ఉండాలి

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 21: విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్, చట్టాలు, నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ తరగతులపై అవగహన సదస్సుకు హాజరై, మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాల, కళాశాల యాజమన్యాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్, సైన్‌బోర్డ్సు, వాహనాల చట్టాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగహన కల్పించడానికే కార్యక్రమం రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇక్కడ టౌన్ సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, పాఠశాలల సిబ్బంది ఉన్నారు.

రూ.28 లక్షలతో బతుకమ్మ, దసరా ఏర్పాట్లు

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మాధవి

వేములవాడ, సెప్టెంబర్ 21: వేములవాడ పురపాలక సంఘం పరిధిలో రూ.28 లక్షలతో బతుకమ్మ, దసరా వేడుకలకు ఏర్పాట్లు చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ, వేములవాడ పట్టణంతోపాటు విలీన గ్రామాల్లో వచ్చే అక్టోబర్‌లో జరిగే బతుకమ్మ, దసరా వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించామని తెలిపారు. అవసరమైన రహదారుల మరమ్మతు, విద్యుత్ దీపాలు, ఇతరత్రా ఏర్పాట్లును చేపట్టేందుకు రూ.28 లక్షలు కేటాయించామని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి వేడుకలను అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తామని తెలిపారు. సమావేశంలో కమిషనర్ సంపత్‌రెడ్డి, ఏఈ నర్సింహస్వామి, వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ తనిఖీ

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 21: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజలి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్కానింగ్ రికార్డులను ఆమె పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది వివరాలు, ధరల పట్టిక సూచిక బోర్డులో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ హెచ్ఈ బాలయ్య, తదితరులున్నారు.

పోతుగల్‌లో పులి సంచారం ?

ముస్తాబాద్, సెప్టెంబర్ 21 : పోతుగల్ గ్రామ శివారు వీరసముద్రం ప్రాంతంలో పులి అడుగులు కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం పశువుల కాపరులు, స్థానికులు ద్వారా తెలిసుకున్న ఎస్ఐ గణేశ్ సంఘటనా స్థలానికి వెళ్లి వాటిని పరిశీలించి ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. ఈ అడుగులు పులి అడుగులవా? కాదా? అనే విషయం ఫారెస్ట్ అధికారులు నిర్ధారణ చేస్తారని, ప్రజలు భయాందోళన గురికావద్దని తెలిపారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

కోనరావుపేట, సెప్టెంబర్ 21: పీఆర్సీని వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. కోనరావుపేట, నిజామాబాద్‌లో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను కొనసాగించాలని కోరారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా కోశాధికారి పరకాల రవీందర్, ఎంఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి,సెప్టెంబర్21 : తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ అనుజా జోషి అన్నారు. మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో శనివారం లోన్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అన్ని రకాల రుణాలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు హబ్ మేనేజర్ ఐలేశ్, ప్రాసెసింగ్ ఆఫీసర్ భూక్యా మోహన్, బ్యాంక్ క్యాషియర్ సంతోష్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్, అకౌంటెంట్ నీత, తదితరులు పాల్గొన్నారు.

టీబీని పూర్తిగా నిర్మూలించాలి

బోయినపల్లి, సెప్టెంబర్ 21: జిల్లాలో టీబీని పూర్తిగా నిర్మూలించాలని టీబీ అలర్ట్ ఇండియా అర్గనైజేషన్ ఇంపాక్ట్ పోగ్రామ్ అధికారి దండబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం బోయినపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు టీబీపై అవగాహన కల్పించారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్ రేణుక, సూపర్‌వైజర్ శశికుమార్, హేమలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

గోడకూలి పశువుల కాపరి మృతి

వీర్నపల్లి, సెప్టెంబర్21: ఉపాధి హామీ పనుల వివరాల నేమ్‌బోర్డు కూలి ఓ గిరిజన మహిళ మృతి చెందింది. మండలంలోని సీతరాంనాయక్‌తండాకు చెందిన బానోత్ లక్ష్మి (58) తనకున్న బర్రెలను మేపడానికి అటవీ ప్రాంతానికి వెళ్లింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రతకు సిమెంట్ బ్రిక్స్‌తో నిర్మించిన నేమ్‌బోర్డు కింద సేదతీరింది. బర్రెలు కొట్లాడుకొని నేమ్‌బోర్డును బలంగా తాకడంతో లక్ష్మిపై కూలడంతో గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. సాయంత్రం ఇంటికి తిరిగివస్తున్న పశువుల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. లక్ష్మికి భర్త రావూజీ, కుమారులు సంతోష్, రమేశ్ ఉన్నారు. సంఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అభివృద్ధి పనుల స్థితిగతులపై నివేదిక సమర్పించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 21: జిల్లాలో నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రస్తుత స్థితిగతులపై సంబంధిత శాఖలు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు శనివారం రాత్రి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సీడీపీ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల పనులకు సంబంధించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ద్వారా 51 కోట్ల 85 లక్షలకు పైగా విలువ గల 1,833 పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటిని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ మొదలగు 18 ఏజెన్సీలకు కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 16 కోట్ల 98 లక్షల పైగా ఖర్చు చేసి 738 పనులు పూర్తి చేశామని, 8 కోట్ల 46 లక్షలకు సంబంధించిన 300 పనులు పురోగతిలో ఉన్నాయని, 24 కోట్లు 21 లక్షలకు సంబంధించి 795 పనులు ఇంకా ప్రారంభం కాలేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పనులు పూర్తయినప్పటికీ యూసీలు సమర్పించకపోవడం వల్ల ప్రభుత్వ రికార్డులలో పనులు పూర్తి కానట్లు ఉందని, నియోజకవర్గ అభివృద్ధి పనులు, పూర్తి చేసిన పనులకు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారి, ఏరియా దవాఖాన అధికారి, సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో సీపీవో శ్రీనివాసాచారి, పీఆర్ ఈఈ భూమేశ్, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, డీఈవో రమేశ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా రాణి నర్సయ్య

తలారి రాణి నర్సయ్య

రాంరెడ్డి

ముస్తాబాద్, సెప్టెంబర్ 21 : పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా తలారి రాణినర్సయ్య, వైస్ చైర్మన్‌గా నామాపూర్‌కు చెందిన వెల్ముల రాంరెడ్డి నియమితులైనట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి తెలిపారు. నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

బోయినపల్లి, సెప్టెంబర్ 21: బోయినపల్లి ఏఎంసీ పాలక వర్గం ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏఎంసీ చైర్మన్‌గా బోయిని ఎల్లేశ్, వైస్ చైర్మన్‌గా నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్‌లుగా ఏ హరికృష్ణ, ఎండీ యూసుఫ్, బీ వెంకటేశ్వర్లు, ఏ రమేశ్, గుడి రాజశేఖర్‌రెడ్డి, గంగిపెల్లి లచ్చయ్య, ప్రదీప్‌కుమార్, కే సతీశ్, ఎం మహేశ్, అజయ్, ఎనుగుల కనుకయ్య, సందీప్ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 21: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల నర్సింగంగౌడ్ సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నియామకమయ్యారు. ఈసందర్భంగా శనివారం నర్సింగంను కలిసి, నేతలు అభినందనలు తెలిపారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో పెద్దూరి తిరుపతి, రెడ్డి పరశురాములు, సుద్దాల కర్ణాకర్, గంగ రాజిరెడ్డి, దొండడి రాజు, సందిరి వెంకటరెడ్డి, గుంటి అంజయ్య తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్

కలెక్టరేట్, సెప్టెంబర్ 21 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం ఖరీఫ్ సీజన్(2024-25) ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో సకల వసతులు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320, కామన్ రకానికి రూ.2300 నిర్ణయించిదని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. సమావేశంలో డీసీఎస్‌వో వసంతలక్ష్మి, జిల్లా మేనేజర్ రజిత, డీఏవో అష్జల్ బేగం, డీసీవో రామకృష్ణ, డీఎంవో ప్రకాశ్, అదనపు డీఆర్డీవో శ్రీనివాస్, డీటీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 21: జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ సూచించారు. శనివారం సమీకృత కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కలెక్టర్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, డీఏవో అష్జల్ బేగం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో గ్రామసభ

కోనరావుపేట, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో జరిగే పలు అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం వాటార్ ప్లాంట్, సేంద్రియ ఎరువులు వంటి వాటిని బహిరంగ వేలం వేశారు. ఇక్కడ గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి లడ్డూ వ్యవహారంపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

వేములవాడ, సెప్టెంబర్ 21: తిరుపతి లడ్డూ ప్రసాద వ్యవహారంపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని విశ్వ హిందూ